

# ప్రియమైన నాన్నగారు

"నాన్నగారు" అనేదే సరి అయిన పేరు, కానీ ఆయన వ్యవహారిక నామం "భూపతిరాజు వెంకట లక్ష్మి నరసింహ రాజు" లో కూడా ఎంతో గూడార్థం ఉంది.

మన తండ్రి పాదాలకు వందనము సమర్పిస్తూ, హృదయంలో కృతజ్ఞతా భావం పొంగిన ఒక క్షణంలో మనసులో మెదిలిన కొన్ని భావాలు.

ఓ (**భూపతి రాజా**) జగత్ పరిపాలకుడా!

ఆపద మొక్కుల వాడు, కోరికలు తీర్చే కలతరువు ఐన **వేంకట** పతివి నీవు;

మమ్మల్ని దీవించి మా ప్రార్థనలు ఆలకిస్తావు. మా దుఃఖాన్ని పోగొట్టి మాపై నీ కృపావర్షం కురిపిస్తావు!

ఐశ్వర్యానికి రూపమైన **లక్ష్మి** నీవే;

అశాశ్వతమైన ఈ ప్రాపంచిక సంపద కాదు నీ ఐశ్వర్యం. అది వెలకట్టలేని జ్ఞాన సంపద, సంపూర్ణ సచ్చిదానందం!

పసివాడైన ప్రహ్లాదుని రక్షించి రాక్షసవధ చేసిన **నరసింహా**;

మాలో మాయని రూపుమాపి, అజ్ఞానాంధకారాన్ని వధించి, పసిప్రాయంలో ఉన్న మా భక్తి విశ్వాసాలను, వివేకవైరాగ్యాలను రక్షిస్తావు!

లోకరక్షకుడవైన రాజాధి **రాజు**వి. నీవే మాకు గతి. నీకు శరణు!

నీవు జగదీశ్వరుడవైనా, నీ నిజ రూపము "**నాన్నగారు**"

మాకు ప్రియమైన తండ్రివి!

మమల్ని నీ దివ్యమైన ఒడిలోకి తీసుకొని, నీ కృపావర్షం మాపై కురిపించి, మాకు అంతులేని ప్రేమ శాంతి అందిస్తావు!

నీ కృపా దృష్టి మమ్మల్ని ఆనంద సారంగంలో ముంచివేస్తుంది!

నిన్ను హృదయంలో సదా జ్ఞాపకం ఉంచుకొని, నీకు సంపూర్ణ శరణాగతి చెయ్యటం ఒక్కటే మాకు గమ్యం!

నీపై అంతులేని విశ్వాసం, చెదరని విశ్వాసం, ఉండేలా మాకు శక్తిని ధైర్యాన్ని ప్రసాదించేది నీవే! అన్య చింతన లేకుండా నిన్నే సదా ప్రేమించేటట్టు దీవించు తండ్రీ!

**Courtesy: Baby garu, Hyderabad**